ప్రజాశక్తి

సోమవారం 25 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పండుగ వాతావరణంలో

ఆడుదాం ఆంధ్రా

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆటల పోటీలను పండుగ వాతావరణంలో నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎఎస్.దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా తీసుకుంటున్న చర్యలపై ఆదివారం ఆయన జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులుతో కలిసి అన్ని మండలాల ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 26వ తేదీన ఈ పోటీలు ప్రారంభం కానుండటంతో ఆ రోజు అన్ని మండలాలలో ప్రారంభ ర్యాలీలను నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో గుంటూరులో ఉదయం 10:30 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జెండా ఊపి.. ఈ ర్యాలీని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోనూ, మండల కేంద్రాల్లోనూ స్థానిక ప్రజా ప్రతినిధులను, విఐపిలను ఇప్పటికే వివిధ ఆటల పోటీలలో పథకాలు సాధించిన స్థానికులను ఈ ర్యాలీలలో భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు. ఈ ర్యాలీల కోసం ప్రతి మండలానికి 200-300 మీటర్ల పొడవైన జాతీయ జెండాను పంపుతున్నట్లు చెప్పారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈ పోటీలు సజావుగా సాగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. తొలి రోజు విఐపిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నందున ప్రారంభ ప్రాంగణం వద్ద మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేయాలన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఆటల పోటీలను విజయవంతంగా నిర్వహించాలని, స్థానికంగా దాతల నుంచి అవసరమైన సహాయం పొందాలని, ఎలాంటి వివాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన చోట పోలీసుల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు.

ప్రభుత్వం స్పందించే వరకు పోరు

- ఐక్యపోరాటాలతో హక్కులు సాధించుకోవాలి
- మాజీ ఎమ్మెల్సీ గేయానంద్
- పలు చోట్ల కొవ్వొత్తులతో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ప్రభుత్వం స్పందించే వరకు అంగన్‌వాడీలు పోరాటం కొనసాగించాలని మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ పిలుపునిచ్చారు. చెరుకుపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద 13వ రోజు కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్షా శిబిరాన్ని గేయానంద్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యంగా పోరాటాల ద్వారా కార్మికుల హక్కులు సాధించుకోవాలని చెప్పారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యా విధానాలలో మార్పులలో భాగంగానే ఐసిడిఎస్ విధానంలో కూడా మార్పులు జరుగుతున్నాయని, అయితే అవి లబ్ధిదారులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, కానీ ప్రజల నుండి దూరం చేసే విధంగా ఉన్నాయని చెప్పారు. ఈ విధానాలను ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. కనీస వేతనాలు, హక్కుల కోసం పోరాటం చేస్తూనే విద్యావిధానాన్ని బలోపేతం చేసే విధంగా అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చెరుకుపల్లిలో అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న గేయానంద్

ఎస్‌డబ్ల్యుఎఫ్ సంఘీభావం

బాపట్ల: అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా ఆదివారం అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సమ్మెకు ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ బాపట్ల నియోజకవర్గ అధ్యక్షులు శైలశ్రీ, ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కోశాధికారి ▶ 2లో

బాపట్లలో అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నేతలు

వేమూరులో కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన

ఒంగోలులో దీక్షలను ప్రారంభిస్తున్న అన్నపూర్ణ

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారితో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టిన..

వారే ఉత్తమ గురువులు..

- ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వడం అభినందనీయం
- రాజ్యసభ సభ్యులు మోపిదేవి

▲ 8వ పేజీ

స్థానాలు మార్చేంత

వ్యతిరేకత ఎందుకో.?

- బటన్ నొక్కుడు ఫలితమివ్వకనా?
- అభివృద్ధి మరిచినందుకా?
- జిల్లాల్లోనూ ఇసుక, రేషన్, భూకుంభకోణాలపైనా ప్రజల్లో కలవరం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మంత్రులనే సొంత నియోజకవర్గాల నుంచి మార్చేంతగా వ్యతిరేకత ఎందుకొచ్చింది? ఎవరికి సానుకూలంగా ఉంది? ఎవరికి వ్యతిరేకంగా ఉంది? అసలు ఈ సమూల మార్పులకు కారణం వ్యతిరేకతేనా? అక్కడే తిరిగి టిక్కెట్లు ఇస్తే ఓడిపోవడం ఖాయమేనా? అందుకే మార్పులా.? అనే చర్చ ఇప్పుడు పాలకపక్షంపై జరుగుతోంది. గత ఎన్నికల నాటి జోష్ ఇప్పుడు ఏమైందన్న చర్చ సాగుతోంది. జిల్లాలో ఇద్దరు మంత్రులకు స్థానాలు మార్చేశారు. ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్న మేరుగ నాగార్జునను సంతనూతలపాడుకు, వైపాలెం నుంచి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కొండపికి మార్చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యేతో పాటు అద్దంకి ఇన్‌ఛార్జి చైతన్యలు ఔట్ అయ్యారు. మిగతా ఎమ్మెల్యేలకు టిక్కెట్లపై క్లారిటీ లేదు. ఎంతమందికి టిక్కెట్లు గల్లంతవుతుందో స్పష్టత లేదు.

సీనియర్ నేత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపైనే పలు రకాలుగా ప్రచారాలు సాగుతున్నాయి. ఆయన ఒంగోలులోనే ఉంటారా? లేక గిద్దలూరు వెళతారా? అనే చర్చలు తీవ్రంగా ఉన్నాయి. ఆయనకు అధిష్టానం ఇస్తున్న ప్రాధాన్యతలే ఈ చర్చకు తావిస్తున్నాయి. ఇక తెలుగుదేశం నుంచి వైసిపిలో చేరిన చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, మాజీ మంత్రి శిద్దా రాఘవరావుల పరిస్థితి అగమ్యగోచరంగానే ఉంది. వీరిద్దరూ తెలుగుదేశంలో ఉన్నప్పుడు రాష్ట్రస్థాయిలో పేరున్న నేతలు. వీరి ప్రాధాన్యతలు, స్థాయి ఏమిటో తెలిసిందే.. అయితే ఇప్పుడు వీరు కూడా టిక్కెట్లు కోసం తీవ్ర యత్నాలు చేస్తున్నారు. ఒకప్పుడు వీళ్ల పరిస్థితి ఎలా ఉందో చూశాక ఇప్పుడు పడుతున్న పాట్లు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. ఎవరికీ స్పష్టత లేదు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలలో సిట్టింగులపైనా స్పష్టత లేదు. అసలు ఈ పరిస్థితులు కారణాలు ఏమిటనేదీ విశ్లేషణలు జరుగుతున్నాయి. వ్యతిరేకత పేరుతో చాలామందిని పక్కనబెట్టడం, మంత్రుల స్థానాలు మార్చడం జరుగుతోంది. సిఎం జగన్ దేశంలోనే ఆదర్శంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారనే ప్రచారం చేస్తున్నారు. ఇదే విషయాన్ని నేతలు ఊరూవాడా చెప్పారు. పెద్దఎత్తున ప్రచారం చేశారు. అలా చెప్పిన వారికే ఇప్పుడు టిక్కెట్లు లేకుండా పోయింది. నిజంగా స్థానిక నేతల వల్లనే వ్యతిరేకత వచ్చింది? సిఎం జగన్ బటన్ నొక్కుడు ఫలితం ఇవ్వలేదా? సంక్షేమ పథకాలు పెద్దఎత్తున అమలు చేసినప్పుడు, వాటి ఫలితాలు ఆశాజనకంగా ఉన్నప్పుడు మంత్రులనే మార్చాల్సిన వ్యతిరేకత ఎందుకు వచ్చింది? ఎక్కడ వచ్చింది? అనేదానిపై ▶ 2లో

జగన్ వ్యూహం ముందు

ఎవరి ఆటలూ సాగవు

మంత్రి మేరుగ నాగార్జున వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పది మంది ప్రశాంత్‌కిషోర్‌లతో సమానమని, జగన్ వ్యూహం ముందు, ఏ వ్యూహకర్తల ఆటలు సాగవని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఆదివారం ఒంగోలు వచ్చిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు ప్రశాంత్ కిషోర్‌తో కలిసి వైసిపిని ఏమీ చేయలేడని చెప్పారు. ప్రశాంత్ కిషోర్ ఏమైనా ఓట్లు మార్చగలడా.? అని ప్రశ్నించారు. 2024లో జగన్‌ను సిఎం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. ఎన్నికల్లో స్థానికతపై చంద్రబాబుకు మాట్లాడే అర్హత లేదన్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడు పోటీ చేసిన స్థానాలు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. ఒకచోట పుట్టిన వారు మరెక్కడైనా పోటీ చేసే అధికారం ఉందని తెలిపారు. అందుకనే తనను సంతనూతలపాడు ఇన్‌ఛార్జిగా పార్టీ నియమించిందని చెప్పారు.

భైరవకోనలో భక్తుల సందడి

సిఎస్.పురం : జిల్లాలోని ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోనలో ఆదివారం భక్తులతో సందడిగా మారింది. సెలవు దినాలు కావడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో భైరవకోనకు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. జలపాతాన్ని వీక్షించారు. త్రిముఖ దుర్గా అమ్మవారిని కాలభైరవేశ్వరుని, శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యలూరి వారిపల్లి గ్రామ సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య్కరకమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ మాజీ వైస్ చైర్మన్ సిద్ది వెంకటరెడ్డి ఇఛ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని గోగినేనివారిపాలెం గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా విశ్రాంత అధ్యాపకుడు బొద్దులూరి లక్ష్మినరసింహం, ఉండవల్లి తారక బ్రహ్మాచారి కుటుంబ సభ్యులు, గుడి నిర్వాహకుల ఆధ్వర్యంలో బ్రహ్మంగారి నాటకం ప్రదర్శించారు. అనంతరం నాటకాన్ని ప్రదర్శించిన కళాకారులు సన్మానించారు. విశ్రాంత లెక్చరర్ బొద్దులూరి లక్ష్మీనరసింహం, గ్రామస్తుల ఆధ్వర్యంలో కళాకారులను శాలువాతో, పూలమాలతో ఘనంగా తదితరులు సత్కరించారు.

కళాకారులను సన్మానిస్తున్న గ్రామస్తులు

'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్థానిక చెరువు కొమ్ముపాలెం వద్ద ఉన్న సరస్వతి కాలేజీ ఆవరణలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించి క్రీడారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ అయినా బత్తిన ఘనశ్యాం, ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ జోనల్ ఇన్‌ఛార్జి వెంకటాద్రిరెడ్డి, వైసిపి యువనాయకులు బాలినేని ప్రణీత్‌రెడ్డి, నాయకులు గొర్రెపాటి శ్రీను, శ్రీకాంత్ రెడ్డి, ఆత్మకూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానాలు మార్చేంత వ్యతిరేకత ఎందుకో.?

(మొదటిపేజీ తరువాయి)

చర్చ సాగుతోంది. వ్యతిరేకతకు రెండు రకాలుగా కారణాలు కనిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే అది మొదలైంది. సంక్షేమ పథకాల అమలుతోనే ప్రభుత్వం పాలన సాగిస్తోంది. అబివృద్ధిని వదిలేశారు. కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు, ఉపాధి మృగ్యమయ్యాయి. యువతకు ఉద్యోగాలు లేవు. కంపెనీలు రాలేదనే చర్చ ఉంది. రియల్‌ఎస్టేట్ రంగం, నిర్మాణరంగాలు కుప్పకూలాయి. దీంతో అనేక రంగాల్లో ఉపాధి కూడా పోయింది. అదే సమయంలో ఇసుక ధరలు నాలుగు రెట్లు పెరిగాయి. సిమెంటు ధరలు, నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగాయి. వీటితో పాటు అన్ని రకాల నిత్యావసరాల ధరలూ పెరిగాయి. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలూ చెప్పనవసరం లేదు. మద్యం ధరలను పెంచేశారు. ఇవన్నీ ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచే అంశాలుగా ఉన్నాయి. ఇవే జిల్లాల్లో ఎమ్మెల్యేలు ఇబ్బందిగా మారాయి. వీటితో పాటు ఉద్యోగ వర్గాల్లో వ్యతిరేకత కీలకంగా మారింది. అంగన్‌వాడీలకు వేతనం పెంపు అమలు కాలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమీ అమలు కాలేదు. ఇదొక చర్చగా మారింది. ఇవన్నీ ప్రభుత్వ తీరు వల్ల వ్యతిరేకతను పెంచాయి. ఇక స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల విషయానికి వస్తే సంపాదనపైనే దృష్టి సారించారు. ఇసుక దందాలు యథేచ్ఛగా సాగాయి. రేషన్ బియ్యాన్ని ముఠాలుగా ఏర్పడి అమ్ముకున్నారు. పదవులను పంచేసుకున్నారు. అమ్ముకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీగా డబ్బులు ఖర్చు పెట్టారు. దీంతో కింద నుంచి పైస్థాయి నేత వరకూ అడ్డదారుల్లో సంపాదనపై దృష్టి పెట్టారు. కాంట్రాక్టులు చేస్తే డబ్బులు రావడం లేదని కొత్తమార్గాలు చూసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జాలు చేశారు. నకిలీ స్టాంపులు ఇందుకు దోహదపడ్డాయి. ఒంగోలు, మార్కాపురం, కనిగిరి ప్రాంతాల్లో భూకబ్జాలు జనాన్ని వణుకు పుట్టించాయి. వీటిల్లో ఎమ్మెల్యేల పాత్ర కూడా ఉంది. వైపాలెంలో ఓ వ్యాపారి హత్య కూడా తీవ్ర సంచలనం కలిగించింది. భూదందాలతో రూ.కోట్లు తిన్నారనే విమర్శలు వచ్చాయి. ఒంగోలులో 200 మంది పరారీలో ఉన్నారని మాజీ మంత్రి బాలినేని స్వయంగా చెప్పారంటే భూదందాలు ఎలా ఉన్నాయో చూస్తున్నాం. ఇవన్నీ కూడా సిట్టింగులపై వ్యతిరేకతను పెంచాయి. ఇవన్నీ సర్వేల్లో ప్రస్ఫుటమయ్యాయి. జగన్ పథకాలూ వ్యతిరేకతను తగ్గించలేకపోయాయి. బటన్ నొక్కుడుపైనా పూర్తిగా ఆశలు కనిపించడం లేదు. విద్యార్థులను పరీక్షల్లో జంబ్లింగ్ చేసినట్లే అభ్యర్థులను మార్చితే కొంత మార్పు ఉంటుందని భావిస్తున్నారు. అందుకే మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ మార్పుల్లో ఇప్పటికే కొందరు సిట్టింగులు గల్లంతయ్యారు. మరో రెండు, మూడు రోజుల్లో మిగతా వారి భవితవ్యం తేలనుంది.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No. 11 / 2022

బొడ్డపాటి సుబ్రహ్మణ్యం – పిటిషనరు

Vs

జరుబుల సుబ్బారావు వగైరా – రెస్పాండెంట్లు

To,
R8. **ముప్పరాజు స్రవంతి,**
భర్త **ఈదర వినోద్ కుమార్,**
తండ్రి **ముప్పరాజు రమణయ్య,** ముప్పరాజుపాలెం గ్రామం, కొండేపి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషనులోని మొదటి రెస్పాండెంటును దివాలా దారునిగా తీర్మానించమని మరియు మొదటి రెస్పాండెంటు మిగతా రెస్పాండెంట్లుతో కలిసి వ్రాసియున్న రిజిష్టరు దస్తావేజులు విలువలేనివిగాను మరియు చట్ట రీత్యా చెల్లనేరవని తీర్మానించి సదరు పిటిషను దాఖలా షెడ్యూలు ఆస్తులను పిటిషనులో చూపబడిన అఫీషియల్ రిసీవర్‌గారికి అప్పగించి వారి ద్వారా పిటిషనరుకు మరియు మొదటి రెస్పాండెంటు యొక్క ఇతర బాకీ దార్లకు ప్రొసీజరు ప్రకారం జమచేయించవలసినది గా కోరుచూ పై పిటిషనరు ఈ దివాళా పిటిషను దాఖలు పరచగా పై కోర్టు వారు మీకు పంపించియున్న నోటీసులు మీకు జారీ కానందున సదరు నోటీసులు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని పై కేసును **తేది: 02-01-2024** కు వాయిదా వేసియున్నారు.కావున మీరు **తేది: 02-01-2024 న ఉదయం 10.30 నిముషములకు** పై కోర్టు ఎదుట హాజరుపడి మీరు తెల్పుకోవలసిన ఆక్షేపణలు మీరు స్వయంగా గానీ లేక మీ తరపు న్యాయవాది ద్వారా గానీ తెల్పుకోగలరు. లేనియెడల సదరు వ్యాజ్యం మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// పై కోర్టు వారి ఆదేశానుసారం //

ఇట్లు
షేక్.మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాది,
కందుకూరు, నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

జిడబ్ల్యుఓపి: 12/2023

1. పత్తి వెంకట ప్రణీత్‌కుమార్,
వయసు: 15 సం॥, విద్యార్థి, మైనర్, Rep.by his LRs/ న్యాచురల్ గార్డియన్
రెండవ పిటీషనర్ పత్తి సుభాషిణి
2. పత్తి సుభాషిణి .... పిటీషనర్స్

వర్సెస్

నిల్ ...... రెస్పాండెంట్

జనరల్ నోటీసు

పై నెంబరు కేసులో 1వ పిటీషనర్ యొక్క క్రింది షెడ్యూలు విక్రయ దస్తావేజు అమ్ముటకు సదరు 1వ పిటీషనర్ మైనర్ అయినందున వారి యొక్క తల్లి గారైన 2వ పిటీషనర్ కోర్టు యొక్క అనుమతి కోరుతూ పిటీషనర్ దాఖలు చేసుకొని ఉన్నారు. కావున క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల 12/01/2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలసినదిగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడ మైనది.

షెడ్యూల్

ప్రకాశం జిల్లా, ఒంగోలు డిస్ట్రిక్ రిజిస్ట్రేషన్-పొదిలి సబ్ రిజిస్ట్రేషన్-తర్లుపాడు మండలం, సీతానాగులవరం గ్రామ ఇలాఖాలో గల.. సర్వే నెంబరు: 74-8. ఎ॥ 0.78 సెంట్లు.

హద్దులు:

తూర్పు : కొండ,
దక్షిణం : పత్తి వెంకటమ్మ భూమి,
పడమర : తూంపాటి చెన్నయ్య భూమి,
ఉత్తరం : పిన్నిక గంగయ్య భూమి.
ఈ హద్దులకు లోనైన ఎ॥ 0.78 సెంట్లు భూమి
వాయిదా: 12-01-2024

జె.ఎస్.ఆర్.కృష్ణశాస్త్రి
పిటీషనర్ తరపు న్యాయవాది
మార్కాపురం - 523316.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.527/2019
ఆర్‌సిఎ: 01/2017

అంబారపు సుబ్రమణ్యం .... అప్పిలెంట్

వర్సెస్

కలగొట్ల చిన్నక్క (Died) Rep.by his LRs
కారుమంచి జహీరాబి మరియు ఇద్దరు ఇతరులు .... రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంట్ అడ్రస్
కలగొట్ల జమీలా, భర్త: మంజునాథ (లేట్)
వయసు: 38 సం॥లు, ముస్లిం,
పై అంతస్తు, కొమరోలు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

మూడవ రెస్పాండెంట్‌పై నోటీసు

మీపై అప్పిలెంట్ పై నెంబరు గల కేసులో స్టే నిమిత్తం పిటీషన్ దాఖలు చేసియున్నాడు. నీకు పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయు నిమిత్తం వాయిదా 05-01-2024 తేదీన వేసియున్నారు. కావున మీరు 05-01-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా లేక వకీలు ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు పిటీషన్ తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా : 05-01-2024

జె.ఎస్.ఆర్.కృష్ణశాస్త్రి,
అప్పిలెంట్ తరపు న్యాయవాది

ప్రభుత్వం స్పందించే వరకు పోరు

(మొదటిపేజీ తరువాయి)

బి.శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి యు.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు మున్నంగి కుమార్, సిఐటియు నాయకులు భోగిరెడ్డి తిరుమలరెడ్డి, యోగానంద శామ్యూల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

ఒంగోలు కలెక్టరేట్: పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. స్థానిక కలెక్టరేట్ వద్ద సమ్మెలో భాగంగా రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకి చేరుకున్నాయి. సమ్మెను యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.వి సుబ్బమ్మ, కె.ప్రశాంతి, జ్యోతి, నిర్మల, పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

– ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పలు చోట్ల ఆదివారం సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

వైసిపి యూత్ అధ్యక్షుడిగా రమణయ్య

సిఎస్‌పురంరూరల్ : మండలపరిధిలోని కొండబోయినపల్లి గ్రామానికి చెందిన బొర్రాజు రమణయ్య వైసిపి యూత్ మండల అధ్యక్షుడిగా నియ మితులయ్యారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, వైసిపి నాయకులకు ఈ సందర్భంగా రమణయ్య కతజ్ఞతలు తెలిపారు.

ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

CCS Estd. 1997

డోర్ నెం.5-15, వెంకటేశ్వర నగర్, కర్నూల్‌రోడ్, ఒంగోలు - 523001,
ప్రకాశం జిల్లా, ఫోన్: 08592-282245.

బంగారు ఆభరణాలు వేలం ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు మా సంస్థ నందు బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపిననూ తిరిగి చెల్లించని కారణంగా సంస్థ నిబంధనలు మేరకు **తేది: 30-12-2023, శనివారం మధ్యాహ్నం 4.00 గం॥లకు** మా సంస్థ ఆవరణములో బహిరంగ వేలం వేయబడును. వేలం వేసినా బాకీ రద్దు కానియెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులు తిరస్కరించినవారికి పత్రికా ముఖమున చివరి సారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది

వ.నెం.	లోన్‌ఖాతా నెం.	ఋణ గ్రహీతపేరు	అడ్రసు	స్థూల బరువు గ్రా.
1	**401007031846**	పునుగుపాటి పద్మ భర్త: పునుగుపాటి అనీల్	యస్.సి, కాలని,గోనుగుంట, చీమకుర్తి, ప్రకాశంజిల్లా.	**4 .10**
2	**401007397507**	పునుగుపాటి పద్మ భర్త: పునుగుపాటి అనీల్	యస్.సి,కాలని,గోనుగుంట, చీమకుర్తి, ప్రకాశంజిల్లా.	**7.9**

షరతులు: 1.వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/- (అక్షరముల పది వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు చెల్లించవలెయును.
2. వేలంలో ఆభరణములు పొందిన వారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెయును. వేలంలో ఆభరణములను పొందినవారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి ఇవ్వబడును.
3. ఏ స్థితిలో నైనా వేలం నిలుపుదల చేయుటకు గాని నియమనిబంధనలు మార్చుకొనుటకు గాని సంస్థ వారికి పూర్తి అధికారము కలదు.
4. వేలములో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు గాని సంస్థ వారికి పూర్తి అధికారము కలదు.
5. వేలంలో పాల్గొను వారు ఆధారు మరియు పాన్ కార్డు కాపీలను సమకూర్చవలెయును.

తేది: 24-12-2023

సం/- అధీకృత అధికారి
కరిచేటి ఆంజనేయులు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఆర్‌సిఎ : 01/2017

అంబారపు సుబ్రమణ్యం ......అప్పిలెంట్

వర్సెస్

కలగొట్ల చిన్నక్క (Died) Rep.by his LRs
కారుమంచి జహీరాబి మరియు ఇద్దరు ఇతరులు .... రెస్పాండెంట్స్

3వ రెస్పాండెంట్ అడ్రస్
కలగొట్ల జమీలా, భర్త: మంజునాథ
వయసు: 38 సం॥లు, ముస్లిం,
పై అంతస్తు, కొమరోలు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

మూడవ రెస్పాండెంట్ పై నోటీసు

మీపై అప్పిలెంట్ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ కోర్టు వారు ఆర్‌సిసి: 01/2008 తేదీ: 20-04-2016. ఇచ్చిన తీర్పును సెట్ అసైడ్ చేయమని పై కోర్టులో అప్పీల్ దాఖలు చేసియున్నాడు. నీకు పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయు నిమిత్తం వాయిదా 05-01-2024 తేదీకి వేసియున్నారు. కావున మీరు 05-01-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు అప్పీల్ తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా : 05-01-2024

జె.ఎస్.ఆర్.కృష్ణశాస్త్రి,
అప్పిలెంట్ తరపు న్యాయవాది

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సెషన్స్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు.

GWOP 26/2023

Between
పొంగూరి రామతీర్థం ..... పిటిషనర్

and

పొంగూరి శ్రీనివాసరావు .... రెస్పాండెంట్

జనరల్ నోటీసు

పై గార్డియన్ ఓపి లో పిటీషనర్, మైనర్ అయినటువంటి పొంగూరి శర్వానికి న్యాచురల్ గార్డియన్ అయినందువల్ల, మైనర్ కు షెడ్యూలు దాఖల ఆస్తిలో హక్కు కలిగిన 1/3 వంతు భాగాన్ని అమ్ముటకు, పై కోర్టు వారి ఎదుట అనుమతి కొరకు గార్డియన్ ఓపి దాఖలు చేయడమైనది. పొంగూరి శర్వాణి కి గల 1/3 వంతు భాగాన్ని పొంగూరి రామతీర్థం అమ్ముటకు ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల గౌరవ కోర్టు వారి ఎదుట 04-01- 2024 న ఉదయం 10:30 కు స్వయంగా గాని వారి న్యాయవాది ద్వారా గాని తమ ఆక్షేపణలను సమర్పించగలరు. లేనియెడల వారి పరోక్షములో కోర్టు వారు విచారించుటకు తీర్మానించారు.

షెడ్యూలు ఆస్తి హద్దులు

ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం. త్రోవగుంట మజర, వలేటివారిపాలెం గ్రామం త్రోవ గుంట సర్వే నెంబరు 546/2
తూర్పు : పంచాయితి రోడ్డు.
దక్షిణము : మామిడి వరదరాజు ఆస్తి.
పడమర : కరవాది అంజనేయిలు, వీరాస్వామి ఇల్లు.
ఉత్తరము : మా తాలూకా ఆస్తి.
పై హద్దులలో "532" చదరపు అడుగులు లేక 7 గదుల 28 చదరపు అడుగుల ఖాళీ స్థలం

// గౌరవకోర్టువారి ఉత్తర్వుల మేరకు //

తేదీ: 24-12-2023
ప్రదేశము: ఒంగోలు
వాయిదా తేదీ: 04-01-2024

ఇట్లు
నల్లూరి అవనీష్
మిరియాల శ్రీనివాసరావు.
న్యాయవాదులు.
జిల్లాకోర్టుఎదురు, ఒంగోలు

ప్రజాశక్తి 3
సోమవారం 25 డిసెంబర్ 2023

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని కలికివాయ ఆది ఆంధ్ర కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్సన్, నాయకులు మందలపు గాంధీచౌదరి, ప్రేముల బాబూరావు, ప్రేముల బ్రహ్మయ్య, ప్రేముల జకరయ్య, ప్రేముల నర్సింగరావు, యానాది సుందర్‌రావు, రావినూతల భాస్కర్, పి. విజయభాస్కర్, చీమకుర్తి కష్ణ, సుదర్శి ప్రసాద్‌రావు పాల్గొన్నారు. **కొండపి :** ప్రార్థించే పెదవుల కన్నా ... సాయం చేసే చేతులు మిన్నా అని ప్రముఖ పారిశ్రామిక వేత్త చింతల ఎక్స్‌పోర్ట్స్ అధినేత చింతల వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని గోగినేని వారిపాలెం చర్చిలో చింతల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర వ్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం పేదలకు దుస్తులు, సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్సన్, గ్రామ పెద్దలు చిన్నం సుబ్బారావు, చింతల వెంకటరావు, మాజీ సర్పంజీ చింతల సుబ్బారావు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు. **బేస్తవారిపేట :** క్రిస్మస్ పండగ సందర్భంగా చేయూత మిత్రమండలి వారి ఆధ్వర్యంలో పేదలకు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేయూత మిత్రమండలి సభ్యులు దూదేకుల నబీ, మద్దుల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని మద్దిరాలపాడు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వైసిపి యువనాయకుడు పాలడగు రాజీవ్,మౌనిక దంపతులు పాల్గొ క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమండ్లమూడి శ్రీనివాసరావు, పాస్టర్లు మార్క్ ,చాట్లగడ్డఐజాక్ ,యువకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. **చీమకుర్తి :** సెమీక్రిస్మస్ వేడుకల్లో భాగంగా అభయసేవా పౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో వృద్ధులకు,మహిళలకు,పాస్టర్లకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పేరం ఇసాక్, పాస్టర్ పి. కోటేశ్వరరావు, ఫిలిఫ్,పేతురు,తన్నీరు ఇసాక్ తదితరులు పాల్గొన్నారు

.**ఒంగోలకలెక్టరేట్ :** ఒంగోలు పాత మార్కెట్ సెంటర్ నీలంపాలెంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సిఎం చర్చి ఫాదర్ డిఎస్. పాల్ కేక్‌ను కోసి క్రిస్మస్ సందేశం అందించారు. ఆటలపోటీలలో విజేతలకు బహు మతులు అందజేశారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పెర్ల విజయభాస్కర్, దేవరపల్లి రమణయ్య ముత్తన సుగుణమ్మ, మైల రవి, గడ్డం నరేష్, దేవరపల్లి రవి కుమార్, గడ్డం థామస్, దేవరపల్లి సాయిచరణ్ , గడ్డం వాసు దేవరపల్లి గోపి, దేవరపల్లి పెద్ద సాయి, బాబి, సన్నీ, బన్నీ, తనుజ్, యశ్వంత్ పాల్గొన్నారు

శింగరాయకొండలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే స్వామి

కొండపిలో దుస్తులు అందజేస్తున్న చింతల వెంకటేశ్వర్లు

చీకుమర్తిలో దుస్తులు అందజేస్తున్న మాధవరావు

నాగులుప్పలపాడులో దుస్తులు అందజేస్తున్న దాతలు

మసీదు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాలెంలోని జగనన్న కాలనీలో మసీదు నిర్మాణానికి వైసిపి మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బి. విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, గ్రామ సర్పంచి దర్శి నాగమణి, వైస్ ఎంపిపి టి. రాగమ్మ సొసైటీ చైర్మన్లు దుంపా యలమందరెడ్డి,బొక్కిసం శివరామయ్య ,కోఆప్షన్ మెంబర్ రహంతుల్లా, వైసిపి నాయకులు గొడుగు మస్తాన్, వెంకట్ నారాయణ తన్నీరు మోహన్‌రావు, దమ్మాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలోని నేతపాలెంకు చెందిన నరసమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతోంది. అందులో భాగంగాఇ లాల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అఖిబ్ అహమ్మద్ బియ్యం బస్తా, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యుడు కారంశెట్టి వెంకటేశ్వరు రూ.1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ ఉపాధ్యక్షుడు బండి అశోక్, ఆరిక రాము, బద్దిపూడి హజరత్, మద్దులూరి శ్రీనివాసులు, వసంత్, సుధాకర్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -కనిగిరి

క్రీడలతో ఐక్యత పెంపొందుతుందని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సహకారంతో నిర్వహిస్తున్న టి10 క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ చైర్మన్‌అబ్దుల్ గఫార్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి ప్రకాశం. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకష్ణ, రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి తమ్మినేని సుజాతారెడ్డి, కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్. టౌన్ యూత్ అధ్యక్షుడు డాక్టర్ నాయబ్ రసూల్, కో ఆప్షన్ మెంబర్ గూడూరు లింకన్, కన్వీనర్ నాగూర్ వలి, గహసారథులు నాగూర్‌బి, భారతి తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణ అడ్డగింత

ప్రజాశక్తి-మార్కాపురం

పేదలకు గూడు కల్పించేందుకు పట్టా భూమిలో పాగా వేసేందుకు కాంగ్రెస్ పార్టీ యత్నించారు. భూమి యజమానుల ఫిర్యాదుతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. భూ ఆక్రమణను అడ్డుకున్నారు.

మార్కాపురం పట్టణంలోని పెద్ద నాగులవరం రోడ్డులోని సర్వే నెంబరు 236లోని భూమిపై పలువురికి హక్కులు ఉన్నాయి. ఇదే భూమిలో పేదలకు గూడు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఆక్రమణలకు పాల్పడింది. పేదలతో కలిసి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్, వెంకటరామిరెడ్డి, బొగ్గు రామిరెడ్డి ఆ భూమిలో కాంగ్రెస్ పార్టీ జెండాలు పాతారు. దీంతో ఆభూమి యజమానులుోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పట్టణ ఎస్ఐ పి.కోటేశ్వరరావు పోలీసు సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. ఇది పట్టా భూమి కాదని... ప్రభుత్వ భూమి అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాదించారు. ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి అయితే సబ్ కలెక్టర్‌ను కలవండి... అర్హులైన వారికి పట్టాలు ఇప్పించుకోండి... ఇలా ఆక్రమించడం సరికాదని అక్కడ నుంచి ఆందోళనకారులను పంపించారు.

భూ ఆక్రమణను అడ్డుకుంటున్న ఎస్ఐ కోటేశ్వరరావు

ఎర్రచందనం చెట్లు నరికివేత

పజాశక్తి-శింగరాయకొండ

ఓ రైతు పొలంలోని ఎర్రచందనం చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా నరికి తీస ఎకెళ్లారు. ఈ ఘటన మండల పరిధిలోని శానంపూడి పొలాల్లో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. ఎస్‌కె.జిలానిబేగంకు చెందిన మామిడి తోటలో ఫారెస్టు అధికారుల అనుమతితో 13 ఎర్రచందనం చెట్లను పెంచు కుంటున్నారు. గుర్తుతెలియని వ్యక్తులుఈ నెల 17న అర్ధరాత్రి సమయంలో మూడు చెట్లను యంత్రాలతో కోసి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని గుర్తించి జిలానీ బేగం భర్త, కుమారుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మూడు చెట్ల విలువ రూ.20 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లిన చెట్లు మొదలు

పేదలకు సాయం

ఒంగోలు సబర్బన్ : స్థానిక చంద్రయ్యనగర్‌కు చెందిన షేక్ అహ్మద్ షరీఫ్ 27వ వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులు నగరంలో సేవా కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. తొలుత షరీఫ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంచార పేదలను గుర్తించి దుప్పట్లు అందజేశారు. అల్పా హారం, భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ కుమారులు షేక్ ఉస్మాన్ షరీఫ్, లైట్ ఫౌం డేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ షరీఫ్, కుటుంబ సభ్యులు మహ్మద్ ఆషీక్, మహ్మద్ హర్షద్, షేక్ అబ్దుల్ సుభాన్; రఫీ, చరణ్, గురవారెడ్డి పాల్గొన్నారు.

కెంకటేశ్వర్లును సన్మానిస్తున్న నాయకులు

వెంకటేశ్వర్లుకు సన్మానం

ఒంగోలు సబర్బన్ : ఒంగోలుకు చెందిన కండె వెంకటేశ్వర్లు ఆఫ్రికా దేశంలో ఛీఫ్ హోదాలో పనిచేస్తున్నారు. ఆదివారం ఆయన ఒంగోలు వచ్చారు. ఈ సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వర్లు అనేక సంవత్సరాలుగా ఆఫ్రికా దేశంలో నివాసముంటున్నారు. అక్కడ అనంబ్రా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా వారి దేశస్తులతోపాటు తమ రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములైన మరో ఇద్దరికి ఛీఫ్ హోదా ఇస్తుంది. వెంకటేశ్వర్లు ఇటీవల ఆ హోదా అందుకొని తొలిసారిగా ఒంగోలులో వచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆదిపూడి శాండిలయ్య, వైసిపి నాయకులు కండె రమణయాదవ్, పి.గోవర్ధన్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఒంగోలు సబర్బన్ : నగరంలోని 40వ డివిజన్ ఇందిరానగర్ ఒకటోలైన్‌లో నూతనంగా నిర్మించ తలపెట్టిన సిమెంటు రోడ్డు, కాల్వల పనులకు ఆ డివిజన్ కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాలుగా ఆప్రాంత ప్రజలు రోడ్డు, కాలువ వసతి లేక ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. .ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూరం నాగేశ్వరరెడ్డి, గుంజి ఏడు కొండలు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

'మాగుంట' శుభాకాంక్షలు

ఒంగోలు కలెక్టరేట్ : క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లాలోని క్రైస్తవులకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకంలో పాపులను రక్షించి, ధర్మ స్థాపనకై యేసు ప్రభువు జన్మించిన రోజును క్రిస్మస్ పండుగగా ప్రపంచ ప్రజలు జరుపు కుంటారన్నారు. (**కనిగిరి :** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

రాంబాబు చిత్రపటానికి నివాళి

ఒంగోలు సబర్బన్ : నగరానికి చెందిన సత్యపార్వతి కన్‌స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ మద్దులూరి రాంబాబు ఇటీవల చనిపోయారు. ఆయన వైకుంట సమారాధాన కార్యక్రమాన్ని స్థానిక లాయర్‌పేట సాయిబాబు గుడి వద్ద ఉన్న వారి నివాసంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి పాల్గొని రాంబాబు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ అయినా బత్తిన ఘనశ్యాం, కార్పొరేటర్ శాండిల్య, మాజీ కౌన్సిలర్ జ్వాలాపతి, సుబ్బయ్య శర్మ, రాంబాబు కుమారులు హరి ప్రేమ్‌నాథ్, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

దర్శి : రైతులు కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తులను పెంచాలని కొబ్బరి అభివృద్ధి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ కుమార్ వలి తెలిపారు. కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తులపై రైతులకు అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హార్టికల్చర్ అధికారి వెంకన్న బాబు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా కుమార్ వలి మాట్లాడుతూ కొబ్బరి పంట సాగుకు ప్రభుత్వం రూ.8కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలోనూ కొబ్బరి పంట విస్తీర్ణం పెంచాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్ర ధనుంజయరావు, టెక్నికల్ అధికారి గోపి, రాజు, విష్ణు, జాన్, రవీంద్ర, ఇంద్రనాయక్, రైతులు పాల్గొన్నారు.

పట్టు వీడని అంగన్‌వాడీలు

◆ కొవ్వొత్తుల ర్యాలీలు ◆ అంగన్‌వాడీల సమ్మెకు మాజీ మంత్రి ఆనందబాబు మద్దతు ◆ఆదివారం రోజూ కొనసాగిన అంగన్‌వాడీల ఆందోళనలు

అద్దంకిలో కేక్ కట్ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

రేపల్లె అంబేద్కర్ సర్కిల్‌లో మోకాళ్లపై కూర్చుని నిరసన

ప్రజాశక్తి - కొల్లూరు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మె ఆదివారం 13వ రోజు కొనసాగించారు. సమ్మె శిబిరంలో క్రిస్మస్ పండుగ కేక్ కట్ చేసి ప్రభువును ప్రార్థిస్తూ సిఎం జగన్మోహన్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించి తమ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని వేడుకొన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు, సౌభాగ్యలక్ష్మి, నీరజ, భాగ్యం, జనసేన అధ్యక్షులు చలమయ్య, కోలా కుమార్, గరికపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్యని సర్పంచ్ టి కృష్ణమోహన్ అన్నారు. అంగన్‌వాడి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో లబ్ధిదారులు, పిల్లలతో కూడా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామంలో జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో అంగన్‌వాడీ టీచర్ శారద, వై బుజ్జి పాల్గొన్నారు.

అద్దంకి : అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె ఆదివారం13వ రోజు క్రిస్మస్ పండగ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అంగన్‌వాడీలు మాట్లాడుతూ క్రిస్మస్ పండగ కానుకగానైనా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. జగన్మోహన్‌రెడ్డికి క్రీస్తు జ్ఞానోదయం కలిగించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు, సిఐటియు కార్యదర్శి జి శారద, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మనోలత, జి వెంకటలక్ష్మి, వి ధనలక్ష్మి, టి పార్వతి, వి శారద, ఎన్ కవిత పాల్గొన్నారు.

రేపల్లె : అంగన్‌వాడీ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు మోకాళ్ళ మీద కూర్చుని ఆదివారం నిరసన తెలిపారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాల కె ఝాన్సీ, సిఐటీయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే నాలుగున్నరేళ్ల పాటు కాలంగడుపుతూ వచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ అమలు చేయమని అడిగితే బెదిరింపులకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలందరూ ముక్కోటి ఏకాదశి, క్రిస్మస్ పండగ జరుపుకుంటుంటే అంగన్‌వాడీలు మాత్రం రోడ్డుమీద ఉన్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మోకాళ్ళ మీద కూర్చుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు నిర్మలజ్యోతి, దీప్తి, రజిని, సిఐటియు నాయకులు కె రమేష్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరుకున్నప్పటికీ సిఎం జగన్మోహన్‌రెడ్డి పట్టినట్లుగా వ్యవహరించటం దారుణమని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల నిరవధిక దీక్షకు ఆయన ఆదివారం మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీలను రకరకాల యాప్‌లతో మానసిక ఒత్తిడికి గురి చేస్తూ గౌరవ వేతనం మాత్రమే ఇస్తూ ప్రభుత్వం వెట్టి చాకిరి

అంగన్‌వాడీల సమ్మెకు మాజీ మంత్రి ఆనందబాబు మద్దతు

చేయించుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని అన్నారు. టిడిపి ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు రూ.4600 నుండి రూ.10,500కు, ఆయాలకు రూ.6వేలకు వేతనం పెంచామని గుర్తు చేశారు. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచి గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2018లో ఇచ్చిన జీవో నెంబర్ 18ని ఒకసారి పరిశీలించుకోవాలని సూచించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా కేంద్రాల తాళాలు ఇతర శాఖల ఉద్యోగులతో పగలగొట్టించడం దేశంలో ఎక్కడా లేని స్థితి ఏపీలో మాత్రమే కనిపిస్తుందని అన్నారు. అంగన్‌వాడీలు కన్నెర చేస్తే రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే పరిస్థితి దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. అంగన్‌వాడీల పోరాటానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, టిడిపి మండల కన్వీనర్ వాకా శేషుబాబు, టిడిపి మాజీ కన్వీనర్ వై కరుణ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, నాయకులు వానపల్లి కోటేశ్వరరావు, దీపాల ప్రసాద్, కనపర్తి సుందర్రావు, యడ్ల జయశీలరావు, కంభం సుధీర్, సిఐటియు కార్యదర్శి జి సుధాకర్ ఉన్నారు.

కారంచేడు : అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదివారం కూడా నిరసన దీక్ష కొనసాగించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా నిరాహార దీక్ష సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగానైనా సిఎం జగన్ ఏసుక్రీస్తు స్ఫూర్తితో తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. పండుగ సందర్భంగా కూడా తమ ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి నాయకురాలు జి అనిత, మేరీ, హఫీజ, సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య పాల్గొన్నారు.

వేమూరు: మండలం ఐలవరం గ్రామంలో ఆదివారం రాత్రి అంగన్వాడీలు క్యాండిల్ ర్యాలీ చేశారు. వేమూరు అంబేద్కర్ రక్షణ సైన్యం చర్చి నుండి లుదరన్ చర్చి వరకు, ఐలవరంలో ప్రధాన రహదారిలో క్యాండిల్ ర్యాలీ చేశారు. సిఐటియు నాయకులు బి ఆగస్టిన్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జి రాజకుమారి, జి అమల, ఇ రెబ్బమ్మ, చందోలు మాధవి, జి మల్లిక, రమాదేవి పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె 13వ రోజుకు చేరుకుంది. ఆదివారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మస్తాన్ బి, శ్రీదేవి, మల్లేశ్వరి, ఎస్తేరురాణి, నిర్మల, ఆదెమ్మ, రమణ పాల్గొన్నారు.

కారంచేడులో కేక్ కట్ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సంతమాగులూరులో కొవ్వొత్తులతో నిరసన

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

26న గ్రూప్-2పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-బాపట్ల

గ్రూప్-2 పరీక్ష విధానం, ఉద్యోగాల ఎంపికపై ఈ నెల 26న బాపట్లలో జరిగే అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు హాజరవుతారని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె వినయ్‌కుమార్, ఎ శ్రీనివాసరావు తెలిపారు. యుటిఎఫ్, జెవివి, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భావపురి విద్యా సంస్థల ఆవరణలో జరిగే సదస్సుకు హాజరయ్యే అభ్యర్థులకు 120పేజీల స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. చెరుకుపల్లిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌సి లక్ష్మణరావు పోస్టర్ ఆవిష్కరించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు శాంతారావు, సాంబనాయక్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య, నగరం మండల ప్రధాన కార్యదర్శి చందు కోటేశ్వరరావు, శ్రీభావపురి విద్యాసంస్థల అధినేత ఆవుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి హాజరైన షుగరు బాధితులు

వాడరేవులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - చీరాల

శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో వాడరేవు ఆశ్రమ ఆవరణలో ఉచిత షుగరు వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిబిరంలో 873మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య పరీక్షలు చేయించుకున్న 873మందికి నెల రోజులకు సరిపడ మందులు ఉచితంగా అందజేశారు. శిభిరానికి హాజరైన వారికి అల్పారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. మందులతోపాటు ఆహార అలవాట్లు, జీవన విధానం మార్చుకోవాలని డాక్టర్లు సూచించారు. నడక అలవాటు చేసుకోలని చెప్పారు. క్యాంపులో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలారాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్ యాదవ్, డాక్టర్ సూర్యప్రకాష్ వైద్యపరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె కృష్ణారావు, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, కె బసవరావు, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, దుర్గగుడి శీను, గోపాల్, మల్లెల శ్రీనివాస్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కామ్రేడ్ అంజమరాజు భార్య మృతి

ప్రజాశక్తి - పంగులూరు

సరికొండ ఆదిశేషమ్మ (70)

మండలంలోని బైట మంజులూరు సిపిఎం నాయకులు సరికొండ అంజమరాజు భార్య సరికొండ ఆదిశేషమ్మ (70) శనివారం రాత్రి బైట మంజులూరులోని ఆమె స్వగృహంలో మరణించారు. ఆదిశేషమ్మ భర్త కామ్రేడ్ అంజమరాజు గత నెల 22న మరణించారు. ఆయన మరణించే నాటికే ఆదిశేషమ్మకు బ్రెయిన్ ట్యూమర్ వచ్చి, కాలు, చెయ్యి చచ్చు పడి ఉన్నాయి. బాగా అనారోగ్యంతో ఉన్న ఆమె శనివారం రాత్రి మరణించింది. ఆమె కుమారుడు రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆమె మృతదేహాన్ని సిపిఎం నాయకులు రాయిని వినోద్ బాబు, పాలపర్తి ఏలియా, సరికొండ రామచంద్రరాజు, పూసపాటి సుబ్బరాజు, లక్ష్మణరాజు, వైసిపి నాయకులు భాస్కరరాజు సందర్శించి నివాళులు అర్పించారు.

అవినీతి రహిత పాలనే ఎజెండాగా మారాలి

రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకుల పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అవినీతి రహిత పాలన 2024 సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల ఎజెండాగా మారాలని, అందుకు తగిన విధంగా ప్రజల్లో చైతన్యం కావాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు కోరారు. స్థానిక సివిఎన్ రీడింగ్ రూమ్ ప్రాంగణంలో అవినీతిపై ముద్రించిన కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. చావలి సుధాకరరావు మాట్లాడుతూ ప్రతి ఎన్నికలలో రాజకీయ పార్టీల నాయకులు అత్యధిక ధనాన్ని వెచ్చించి, ఎన్నికల బరిలోకి దిగుతున్నారని అన్నారు. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులు వెచ్చించి, డబ్బుతో ఓట్లు కొనుగోలు చేస్తూ, మద్యం తాపిస్తూ అధికారాన్ని చేపడుతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి మార్గంలో తాము పెట్టిన పెట్టుబడిని వడ్డీతో సహా వసూలు చేసుకుంటు న్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై, డబ్బుకు ఓట్లను అమ్ముకోకుండా తనకు రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం విద్య, వైద్యం ఉచితంగా పొందాల న్నారు. నిత్యం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించేందుకు తన వంతుగా గళం విప్పాలని కోరారు. సింగంశెట్టి శివరామకృష్ణ, సంతవేలూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నా యన్నారు. మహిళల రక్షణ కోసం తగిన చట్టాలు చేసిన వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యా యన్నారు. కరవది సుబ్బారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, మిడసల మల్లికార్జున మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికలోని ప్రధాన అంశాలైన స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం కచ్చితంగా అమలు చేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. రాజ్యాంగం పట్ల అవగాహన కలిగేలా, ఓటు విలువ గుర్తించేలా, అవినీతికి వ్యతిరేకంగా పలు ప్రాంతాలలో సభలు సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలగ తోటి సుబ్బారావు, మురళి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేతలు

ప్రజలతో సన్నిహితంగా ఉంటా

ప్రజాశక్తి -అద్దంకి

నియోజకవర్గంలోని సమస్యలు తెలుసు కోవడంతో పాటు ప్రజలు, మీడియా మిత్రులతో సమన్వయం చేసుకుని పరిష్కరించడంలో తగిన చొరవ తీసుకుంటానని వైసిపి ఇంచార్జి పాణెం హనిమిరెడ్డి అన్నారు. ప్రైవేట్ గెస్ట్ హౌస్ లో మీడియా మిత్రులతో ఆదివారం గెట్ టూ గెదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి ప్రాంతం తనకు కొత్త అయినప్పటికీ ప్రజలు తనను ప్రోత్సహిస్తున్న తీరుకు ముగ్ధుడైనట్లు చెప్పారు. ఇంతటి ఆదరణ ఉంటుందని తాను ఊహించలేదని అన్నారు. దిగువ స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు అన్నీ అనుభవించానని చెప్పారు. పరిస్థితులకు అనుగుణంగా తనని తాను మలుచుకున్నానని అన్నారు. ఇంతటి ఆదరణ పొందడంలో మీడియా పాత్ర ప్రధానమైనదని అన్నారు. అద్దంకిలో నివాసం ఏర్పాటు చేసుకునే పనిలో ఉన్నానని చెప్పారు. మరొక రెండు, మూడు రోజుల్లో ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు ఇంటిస్థలాల సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో బివి కృష్ణారెడ్డి, కోట శ్రీనివాసకుమార్, కోటిరెడ్డి, యలమందరావు, వివిధ పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన హోరు

ప్రజాశక్తి - పొదిలి

అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు ఎం.రమేష్ కోరారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మర్రిపూడిలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీల వర్కర్స్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. కిసాన్ విభాగం జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయపరమైన కోరికలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **కొండపి :** ప్రభుత్వం అంగనాడీల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెలకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కెజి. మస్తాన్, సిఐటియు నాయకులు జి.వందనం, రైతు నాయకుడు ముప్పరాజు చినబ్రహ్మయ్య, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు 13వరోజూ సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు. **కంభం :** సమ్మెలో భాగంగా స్థానిక కందులాపురం సెంటర్‌లో కంభం ,అర్ధవీడు, బేస్తవారిపేట మండలాలకు చెందిన అంగన్‌వాడీలు రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెలకు సిఐటియు, ఎఐటియుసి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ అన్వర్ బాషా, నాయకులు దానం, వెంకట్, ఎఐటియుసి నాయకులు షేక్ ఇబ్రహీం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల నాగయ్య, కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **కనిగిరి :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసికేశవరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల నిరంకుశ వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుండా కేంద్రాలను ఇతరులకు అప్పగించడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రజిని, శారద, సుశీల, రాధ, బీబీ జాన్, అంకమ్మ , రామ సుబ్బులు, సిఐటియు నాయకులు నరేంద్ర, మాలాద్రి,చెన్నకేశవులు ,నాగరాజు పాల్గొన్నారు.

దర్శి : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే వెంటనే పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం దర్శి డివిజన్ కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాండవ రంగారావు, మోహన్‌రావు, యూనియన్ నాయకులు అచ్చమాంబ, పాతిమా, రంగమ్మ, నాగజ్యోతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మల్లేశ్వరి డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మల్లేశ్వరి, పి సుభాషిని, ఎ నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సునీత, అరుణ, జయమ్మ, నాగరాజుకుమారి, సుబ్బులు పాల్గొన్నారు. **సిఎస్.పురం :** అంగన్‌వాడీల సమస్యలలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దతు ప్రకటించాయి సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మారంరెడ్డి రత్నారెడ్డి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **సిఎస్ పురంరూరల్ :** అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ మండల నాయకుడు ఇర్ల కొండయ్య డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెలకు యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ నాయకులు రఫియా, వెంకట లక్ష్మమ్మ, నారాయణమ్మ, అనురాధ, మాధవి తదితరులు పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** అంగన్‌వాడీల సమ్మెకు వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

దర్శిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

కొండపిలో మాట్లాడుతున్న పమిడి వెంకటరావు

సిఎస్‌పురంలో కొవ్వొత్తులతో అంగన్‌వాడీల ర్యాలీ

కనిగిరిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకే..

'ఆడుదాం ఆంధ్ర' : గఫార్

ప్రజాశక్తి - కనిగిరి

క్రీడాకారుల్లో దాగున్న ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దులు గఫార్ తెలిపారు. క్రీడాకారులు 'ఆడుదాం ఆంధ్ర' సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మున్సిపల్ స్థాయిలో ఈనెల 26 నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల ఆవశ్యకతను వివరిస్తూ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి చర్చి సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రజలెల్ల ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం మరియు యువత ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రోత్సహించేందుకు సిద్ధం చేసిన వేదికే 'ఆడుదాం ఆంధ్ర' అని పేర్కొన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులు, యువత కోసం ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపిపి దంతులూరి ప్రకాశం, ఎంపిడిఒ మల్లికార్జునరావు, రెవెన్యూ, మండల పరిషత్, సచివాలయాల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అబ్దుల్ గఫార్

నూతన కమిటీ ఇదే...

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మార్కాపురం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మార్కాపురం యూనిట్ ఎన్నిక ఏకగ్రీవమైంది. స్థానిక పశు సంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఎన్నికలు జరిగింది. ఆ సంఘం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రక్రియలో ఎన్నికల అధికారిగా ఉదయభాను వ్యవహరించారు. మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివైఎస్ఒగా పనిచేస్తున్న కొల్లి చెంచిరెడ్డి మార్కాపురం యూనిట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా వ్యవవసాయ శాఖలో పనిచేస్తున్న బండి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కోశాధికారిగా బడేసాహెబ్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం.కాశయ్య, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా నేతాజీ, ఇసి మెంబర్‌గా సురేష్, ఉపాధ్యక్షులుగా పి.ఇలియాజ్ అహమ్మద్‌ఖాన్, షేక్ నాయబ్ రసూల్, సహాయ కార్యదర్శిగా పి.శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి, జిల్లా కోశాధికారి ఇ.విజయభాను, పాండురంగారెడ్డి, రమణారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో ముత్తుముల అశోక్‌రెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-అర్ధవీడు, గిద్దలూరు

అర్ధవీడు మండలం, యాచవరం గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. అశోక్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో అర్ధవీడు మండలం యాచవరం సర్పంచి కారుమంచి పీరయ్య, మాజీ సర్పంచి మెరిమిశెట్టి రామకష్ణ, మాగుటూరు మాజీ ఎంపిటిసిలు ఎర్రగుంట్ల రాజు, గంగుల పెద్దిరాజులు యాదవ్, ఉప సర్పంచి కోడె పెద్దిరాజు యాదవ్ నాలి వెంకటేశ్వర్లు, గంజి రాంప్రసాద్, మీనిగ రమణ, దూదేకుల మస్తాన్, కారుమంచి కాసిం, కారుమంచి చిన్న కాశీం, ఆరెపాటి రామయ్య, కుడుముల పోతయ్య, పిక్కిలి మౌలాలి, మంగయ్య, రాములు, గంజి శ్రీనివాసులు, గంజి పెద్ద వెంకటేశ్వర్లు, కుడుముల వెంకటయ్య, కరణం నారాయణ, కరణం చైతన్య, ఉన్నారు. ఈ కార్యక్రమంలోటిడిపి అర్ధవీడు మండల అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు, నాయకులు చక్కలి రమణ, బోయపాటి వెంకటేశ్వర్లు, చేరెడ్డి చిన్న కాశిరెడ్డి, కొనతం వీరారెడ్డి, మా రెడ్డి రంగారెడ్డి, కరిముల్లా రామలింగయ్య పాల్గొన్నారు.

నూతన పరికరాలను ప్రారంభిస్తున్న కళావతి

'శ్రీరామ్'లో అత్యాధునిక పరికరాలు

ఒంగోలు : ఒంగోలులోని శ్రీరామ్ హాస్పిటల్‌లో 3డి/4డి అల్ట్రా సౌండ్ స్కాన్ మెషీన్, సీఆమ్ మెషీన్, లేపరోస్కోపీ మెషీన్‌లను డాక్టర్ శాంతకుమారి మాతృమూర్తి, విశ్రాంత సోషల్ వెల్ఫేర్ కాలేజి ప్రిన్సిపల్ కళావతి ఆదివారం ప్రారంభించారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం అదనంగా ఈ మూడు మిషన్లు ఏర్పాట ుచేసినట్లు డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ శాంతకుమారి తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు నాగిడి కుమార్‌వర్మ, సానల ధీరజ్‌బాబు, సున్నపు విజయ్ కుమార్, హరికష్ణ ప్రసాద్, నందలూరు సరయు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న వెంకట సురేస్

క్రీడాకారిణికి ఆర్థిక సాయం

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని ఉప్పు గుండూరు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న నలబోతుల పోలమ్మ అండర్-17 విభాగంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. జనవరి 2న జైపూర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననుంది. జైపూర్ వెళ్లేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని వాసవీక్లబ్ ఇంటర్ నేషనల్ ఉపాధ్యక్షుడు కొంజేటి వెంకటసురేష్ బాబు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు చలపతిరావు, పీడీ వేణు,రోజ్ స్టడీసర్కిల్‌ప్రిన్సిపల్ సామ్యూల్ పాల్గొన్నారు.

2కె రన్ ప్రారంభిస్తున్న ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్

మంచి అవకాశం 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ అన్నారు. ఈనెల 26నుంచి ఆడుదాం అంధ్రా నిర్వహిస్తున్న సంధర్భంగా ఆయన జెండా ఊపి 2కె రన్ ఆదివారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో ఫిజికల్ ఫిట్నెస్ సరిగా ఉండటం లేదన్నారు. ఆడుదాం ఆంధ్రా యువతకు మంచి అవకాశమని అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద క్రీడా సంబరమని చెప్పారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం 2కె రన్‌లో మొదటి బహుమతి గెలుచుకున్న డి చాంద్‌బాషాకు ఎస్ఎంఆర్ అండ్ సన్స్ సొసైటి అధ్యక్షులు సయ్యద్ జబివుల్లా రూ.వెయ్యిలు బహుమతి అందజేశారు. రెండో బహుమతిని ఏ సాంబశివరావుకు ఎంపిడెమొ వైవి నాగేశ్వర ప్రసాద్ రూ.600లు అందజేశారు. మూడో బహుమతిని జె మహేంద్ర నాయక్‌కు ఈఒఆర్డీ రాజశేఖర్‌రెడ్డి రూ.400 అందజేశారు. మెమెంటోలను ఎంఈఒ పి ఆంజనేయులు బహుకరించారు. కార్యక్రమంలో ఎస్సై ఎంవి రాజేష్, పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసీపీ కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, పీడీలు బ్రహ్మా నాయక్, శ్రీనివాస్, రాజు, జ్యోతి, సుభాషిణి పాల్గొన్నారు.

దశరధరామయ్యను అభినందిస్తున్న సర్పంచి కృష్ణమోహన్

దశరథరామయ్యకు ఘనస్వాగతం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవానిపాలెం గ్రామానికి చెందిన వర్రే దశరథ రామయ్య మూడు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ పరీక్ష ఫలితాలలో విజయం సాధించాడు. అనంతరం తొలిసారి గ్రామానికి వస్తున్న సందర్భంగా ఆయనకు సర్పంచ్ టీ కృష్ణమోహన్, ఉప సర్పంచ్ జి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి పట్టుదలతో చదివాడని అభినందించారు. అనారోగ్యంతో తల్లి చనిపోయినప్పటికీ తన బాబాయి రంజిత్ కుమార్ సహకారంతో పట్టుదలతో కష్టపడి చదివి ఎస్ఐగా ఉద్యోగం సాధించడం ఆ కుటుంబానికే కాకుండా గ్రామానికి కూడా గర్వ కారణంగా ఉందని అన్నారు. యువకులు దశరథ రామయ్యను ఆదర్శంగా తీసుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎస్ఐగా సెలెక్ట్ అయిన దశరథ రామయ్య మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి కాకినాడలోని శ్యామ్ ఇనిస్ట్యూట్‌లో కోచింగ్ తీసుకుంటూ తమ కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో పట్టుదలతో కృషి చేయడంతో సాధించగలిగానని అన్నారు.

ప్రమాదకరంగా పొగ మంచు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నిన్న మొన్నటి వరకు ఆకాశం పూర్తిగా మేఘావృతంగా ఎప్పుడు వర్షం కురుస్తుంధోనని రైతులను ఆందోళనకు గురి చేసిన వాతావరణం ఆదివారం తెల్లవారు జాము నుండి ఉదయం 9గంటల వరకు పట్టిన పొగ మంచుతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. రహదారిపై ప్రయాణించే వారికి పది మీటర్ల దూరంలో కూడా ఎదురుగా వస్తున్న వాహనం కనిపించక నానా అవస్తలు పడ్డారు. భట్టిప్రోలు ప్రాంతంలో జాతీయ రహదారి 216ఉండడంతో ఈ రహదారిపై వేగంగా ప్రయాణించే లారీలు, ఇతర వాహనాలు పొగ మంచుతో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయోనని ఆందోళనకు గురయ్యారు.

పోరాటాల్లో మహిళలు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పోరాటాలలో మహిళలు భాగస్వామలు కావాలని, స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర సదస్సులో వక్తలు పిలుపు నిచ్చారు. స్థానిక వేమూరి కళ్యాణ మండపంలో ఆదివారం "మహిళల సమస్యలు- కర్తవ్యాలు" అనే అంశంపై స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర సదస్సు నిర్వహించారు. తొలుత నగరంలో 300మంది మహిళలు ప్రదర్శన చేశారు. అనంతరం జరిగిన రాష్ట్ర సదస్సుకు డాక్టర్ సి విజయ అధ్యక్షత వహించారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ వర్కింగ్ ఉమెన్ ఇంటా బయటా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎంతో పెద్ద చదువులు చదువుకుని, ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలను సైతం వివక్ష, లైంగిక హింసకి వెంటాడుతుందని అన్నారు. పితృస్వామిక భావజాలానికి వ్యతిరేకంగా మహిళలంతా సంఘటితం కావాలని పిలుపు నిచ్చారు. వైద్య, ఆరోగ్య శాఖ విశ్రాంత అదనపు సంచాలకులు డాక్టర్ టి నీరద మాట్లాడుతూ మాతా, శిశు సంక్షేమం కోసం క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే

సదస్సులో మాట్లాడుతున్న చెన్నుపాటి మంజుల

పరిష్కరించాలని అన్నారు. మహిళల మానసిక, శరీరక అనారోగ్యాల నివారణకు లోతైన కషి సాగించాలన్నారు. రామకష్ణ జన సాహితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఒవిఎస్-ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ కష్ట జీవులైన మహిళలు ఆర్థిక స్వాలంబనకు వ్యవస్థీకతమైన దోపిడీ ప్రధాన అడ్డంకి అని, మహిళల హక్కుల సాధనకు అన్ని సెక్షన్ల ప్రజలు కషి చేయాలని అన్నారు. రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ సమాజంలో లైంగిక దోపిడీకి వయస్సుతో సంబంధం లేదని, పసిబిడ్డల దగ్గర నుండి పండు ముసలమ్మల వరకు అత్యాచారాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికలపై దేశ కీర్తి పతాకాన్ని ఎగురవేసిన ప్రతిష్టాత్మకమైన క్రీడాకారులు కూడా నడిరోడ్డు పైకొచ్చి తమపై జరిగిన దోపిడిని సిగ్గు విడిచి బట్టబయలు చేసుకున్నారని అన్నారు. మంచినీళ్లు దొరకని ఊర్లు ఉంటాయి కానీ సారా దొరకని గ్రామాలు లేవన్నారు. మద్యంతో పాటు డ్రగ్స్ కూడా గ్రామ గ్రామానికి విస్తరించి దేశ భవిష్యత్తు కోసం నిలబడాల్సిన యువతను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఓపిడిఆర్ ప్రధాన కార్యదర్శి వి హనుమంతరావు మాట్లాడుతూ పాలక వరాలు ఆర్థిక సాంస్కతిక దోపిడీ, మహిళల ప్రాథమిక హక్కులను హరించి వేస్తున్నాయన్నారు. స్త్రీ విముక్తి సంఘటన ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మి మాట్లాడుతూ మహిళలపై సాగ తున్న పితృస్వామిక పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా, వస్తువ్యామోహ సంస్కతికి వ్యతిరేకంగా మహిళలు చైతన్య వంతమై పోరాడాలని కోరారు. సదస్సులో రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి లలితకుమారి, పిడిఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ భాస్కర్, ఎన్‌జిఒ జిల్లా ఉమెన్ వింగ్ చైర్మన్ కోటేశ్వరమ్మ, మహిళా నాయకులు నాగ లక్ష్మి మాట్లాడారు.

విప్లవోద్యమంతో విడదీయరాని జీవితం

కన్నీరు పెట్టుకున్న విరసం నేత కళ్యాణరావు

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్రంలో జరిగిన విప్లవోద్యమంతో మోహనరావు జీవితం విడదీయరానిదని, ప్రజా జీవితంలో ఆయన చెరగని ముద్రలు వేశారని విరసం నేత జి కళ్యాణరావు అన్నారు. అనారోగ్యంతో శనివారం మృతి చెందిన రైతు కూలీ సంఘం నాయకులు బత్తుల హనుమంతరావు అంతిమ సంస్కారం ఆదివారం జరుగునుండగా విరసం నేత జి కళ్యాణరావు బైట మంజులూరుకు చేరుకొని మోహనరావుకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణరావు మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు. సంతాప సభలో కళ్యాణరావు మాట్లాడుతూ మోహనరావు బ్రతికినంత కాలం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసమే బ్రతికాడని అన్నారు. వారం క్రితం కూడా మోహనరావుతో తాను ఫోన్లో మాట్లాడానని చెప్పారు. రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అనేక ఉద్యమాల్లో సహకారం అందించారని చెప్పారు. మోహనరావు వంటి నేతలను ప్రజా ఉద్యమాలు ఎప్పటికీ మర్చిపో వవని అన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి

మోహనరావుకు నివాళి అర్పిస్తున్న విరసం కళ్యాణరావు

నాయకులు నీలం నాగేంద్ర మాట్లాడుతూ పేద ప్రజానీకానికి మోహనరావు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. కార్యక్రమంలో పిడిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు వై వెంకటేశ్వరరావు, ప్రజా కళామండలి నాయకుడు కోటి, కెఎన్‌పిఎస్ నాయకుడు దుడ్డు వెంకటరావు, అధ్యక్షురాలు అంజమ్మ, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావల సుధాకర్, దుద్దుకూరు శీను, శివ, రేపల్లె శివ, కసుకుర్తి నాగయ్య, సిపిఎం జిల్లా నాయకులు రాయిని వినోద్ బాబు, సుబ్బరాజు, రామచంద్రరాజు, వైసిపి నాయకులు భాస్కర్ రాజు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన పే స్కేల్ ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక కొత్త బస్టాండులో ఆదివారం ధర్నా చేశారు. 2017పే స్కేల్ ఏరియర్స్ చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేస్తుంటే, నిధులు లేవని ఆర్టీసీ యాజమాన్యం బూటకపు మాటలు చెబుతోందని అన్నారు. తాకట్టులో ఉన్న బస్టాండుల అప్పులన్నీ తీర్చేసి, రూ.150కోట్లు ఆర్టీసీ నిధులు డిపాజిట్ చేశారని అన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించమంటే కుంటి సాకులు చెబుతూ ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. కాలం చెల్లిన పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. అన్యాక్రాంతం అవుతున్న ఆర్టీసీ బస్టాండ్ స్థలాలను ప్రైవేటీకరణ నుండి కాపాడాలని అన్నారు. విద్యుత్ బస్సులు ఆర్టీసీ ద్వారానే

ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల ధర్నా

కొనుగోలు చేయాలన్నారు. డీజిల్ ధరలు తగ్గించి టోల్ గేట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులకు వైద్య సేవలు పాత పద్ధతులనే కొనసాగించాలని అన్నారు. ఆర్టీసీలో అన్ని కేటగిరీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ధర్నాలో జిల్లా స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ కోశాధికారి బి శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి యు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు మున్నంగి కుమార్, సిఐటియు నాయకులు భోగిరెడ్డి తిరుమలరెడ్డి, యోగానంద్, శామ్యూల్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - కొల్లూరు

1984-85 విద్యా సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్బులో ఆదివారం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పూర్వపు తీపి కబుర్లు, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వపు విద్యార్థి అయిన పంజాబ్ ప్రభుత్వ అడిషనల్ చీఫ్ సెక్రటరీ కాకుమాను శివప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. విశ్రాంతి ఉపాధ్యాయులు రామ్మోహనరావు, కొసరాజు

పూర్వ విద్యార్థుల ఆత్మీక కలయిక

అప్పారావును సత్కరించారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి- యర్ర గొండపాలెం

రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గం ప్రజలకు పుర పాలక, పట్టణా భివద్ధి శాఖ మంత్రి ఆదిమూ లపు సురేష్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదర, సోదరీమణులు భక్తి శ్రద్ధలతో ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. ఏసు చూపిన ప్రేమ, కరుణ, త్యాగం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆ ప్రేమామయుడు మేలులతో నింపాలని కోరుతున్నట్లు తెలిపారు.

చీమకుర్తి : ఏసుక్రీస్తు చూపిన మార్గం అందరికి అనుసరణీయమని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పేర్కొన్నారు. క్రిస్మస్ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ శాంతి, సామరస్యం కోసం ఏసుప్రభు బోధనలు భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలన్నారు. ప్రేమ, సహనం, శాంతి, కరుణ ఏసుప్రభు చూపిన మార్గమనీ, వాటిని అందరూ వాటిని అనుసరించాలని కోరారు.

చీరాల : వైసీపీలో పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే అందరికీ పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తుందని వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి యాతం మేరి బాబు అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి యువతకు పదవులు ఇవ్వటం హర్షనీయమని అన్నారు. వైసిపి యువజన విబాగం జిల్లా అధ్యక్షులు మెరుగు చందన్, వేటపాలెం అధ్యక్షులు ఆవుల అశోక్, చీరాల మండల అధ్యక్షులు గవిని కోటేశ్వరరావు, పురపాలక క్లస్టర్ వన్ బి జగ్గయ్య, క్లస్టర్ 2 రమేష్ బాధ్యతలు చేపట్టి కేకటింగ్ చేసి సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పట్ల అవగాహన, కార్యచరణను చర్చించారు.

బాపట్ల : క్రీస్తు బోధనలు అనుసరణీయమని విలియంబుత్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మేజర్ తమలపాకుల శ్రీధర్ అన్నారు. సమాజ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద క్రిస్మస్ వేడుకలు ఆదివారం నిర్వహించారు. శ్రీధర్ మాట్లాడుతూ ప్రేమ, దయ, కరుణ ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. పేదలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, పాస్టర్ గుమ్మడి ఆనంద్, న్యాయవాది లంబు సాంబయ్య, సమాజవాది పార్టీ జిల్లా కోశాధికారి పమిడి వెంకట శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు బోయిన శ్రీనివాసరావు, మోర్ల చిన వెంకటేశ్వరరావు, బోయిన సూరిబాబు, కాండ్రు శరత్ కుమార్, రామలింగేశ్వరరావు, రామ్మూర్తి, దర్శి భాస్కరరావు పాల్గొన్నారు.

రేపల్లె : ప్రేమ తత్వమే క్రీస్తు సందేశమని వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. మండలంలోని పెనుమూడి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. చర్చి పాస్టర్లకు గౌరవ వేతనాలు అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదేనని అన్నారు. ప్రజలకు మేలు జరగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు జగన్ అని అన్నారు. కార్యక్రమంలో పెనుమూడి సర్పంచ్ దారం విజయ్ పాల్గొన్నారు.

పంగులూరు కార్యకర్తల సమావేశంలో ఎంఎల్ఎ గొట్టిపాటి

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సిఎం జగన్‌రెడ్డి విధ్వంసక పాలనపై రాజీలేని పోరాటం చేయ్యాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కార్యకర్తలను కోరారు. మండలంలోని జొన్నతాళి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెపంగులూరు మండలంలోని జాగర్లమూడివారిపాలెం, రేణింగవరం, కశాపురం, కొండమూరు, కోటపాడు, చందలూరు గ్రామాల టిడిపి నేతలు, క్లస్టర్ బూత్ కన్వీనర్లతో సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి టెలిగ్రాం యాప్ ద్వారా నమోదు చేయాలని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం నష్టపోయిన తీరును వివరించాలని సూచించారు. మహాశక్తి పథకం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, ద్యోగాల భర్తీ, రైతులకు ఏడాదికి రూ.20వేలు, బీసీల రక్షణ చట్టం, ప్రతి ఇంటికి మంచినీరు, పూర్ టు రిచ్ వంటి మేనిఫెస్టోలో ప్రకటించిన పదకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎవి పుల్లారావు

ఉత్తమ మార్కులు సాధించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

విద్యార్థులు ఇష్టంగా చదివితే మార్కులు సాధించడం కష్టం కాదని, పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని జెవివి ప్రకాశం జిల్లా నాయకులు ఎవి పుల్లారావు మాష్టారు సూచించారు. మండలంలోని గంగవరం బాలల విద్యా వైజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో ఎంవిఆర్‌ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిక్షణ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. సమావేశానికి నాయకులు వై సిద్దయ్య అధ్యక్షత వహించారు. భగత్ సింగ్, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ విద్యా సంవత్సరానికి పదో తరగతిలో మంచి మార్కులు సాధించేందుకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) మోడల్ టెస్ట్ పేపర్లను రూపొందించిందని చెప్పారు. మోడల్ టెస్ట్‌పై ఉపాధ్యాయులు పుల్లారావు, ఆర్ నాగేశ్వరి, ఆదినారాయణ, సిరిగిరి శ్రీనివాసరావు విద్యార్థులకు అవగాహన కల్పించి సందేహాలను నివృతి చేశారు. మొత్తం 170మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. సిహెచ్ గోపి, డి సుబ్బారావు, డి శ్రీనివాసరావు, డాక్టర్ డి బాలసుబ్రహ్మణ్యం, బి శ్రీనివాసరావు, డాక్టర్ మంచాల రమేష్‌బాబు, ఎవి సుబ్బారావు శిక్షణకు సహకరించారు. కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షులు సమత, కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, కందిమళ్ళ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

సొసైటీ అధ్యక్షులు చినవీరయ్యను ఆహ్వానిస్తున్న ఏలూరి

ప్రజాశక్తి - పర్చూరు

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణం సాధ్యమవుతుందని బాపట్ల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరు మండలం ఇసుక దర్శిలోని ఏలూరి క్యాంపు కార్యాలయంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మానం హరిబాబు ఆధ్వర్యంలో పోతుకట్ల సొసైటీ అధ్యక్షులు గండికోట చిన్నవీరయ్యతో పాటు పోతుకట్ల గ్రామానికి చెందిన 30 కుటుంబాల ప్రజలు ఆదివారం టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో కల్వకొల్లు వేణుగోపాల్, సోమ నాగేశ్వరరావు, సోమ పీర్ బాబు, కె రాజారావు, అన్నంగి నాగరాజు, గండికోట ప్రసాద్, నక్క సాయికృష్ణ, కంభం మాణిక్యరావు, జూటూరి సాంబయ్య, కొండా బ్రహ్మయ్య, చావల మరియదాసు, నక్క శివరామయ్య, తెలగతోటి ఇమ్మానుయేలు, యరసాని పెద్దబ్బాయి ఉన్నారు.

కర్లపాలెం : మండలంలోని ఎంవి రాజుపాలెం నుండి మైనార్టీ నాయకులు కర్లపాలెం ఉపసర్పంచ్ పటాన్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వైసీపీ నుండి టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో చేరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి షేక్ బాజీ పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమావేశం ఆదివారం నిర్వహించారు. రానున్న ఎన్నికల మహా సంగ్రామానికి ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కోరారు. వైసిపి కుట్రలు తిప్పి కొట్టాలని అన్నారు. మండలంలో పర్యటించారు.

నరేంద్రవర్మ సమక్షంలో టిడిపిలో చేరిన ముస్లిమైనారిటీలు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

అమెరికా సామ్రాజ్యవాదం ప్రయోజనాల కోసం ఇజ్రాయిల్‌ను దుర్మార్గంగా సమర్ధిస్తూ పాలస్తీనాపై యుద్ధానికి పురిగొల్పడం తక్షణమే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని వెదుళ్ళపల్లి చైతన్య భవన్లో ఆదివారం జరిగిన కోటా ఝాన్సీరాణి ప్రథమ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు జెవివి రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. గంగయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ కొమ్ము కాస్తోందని అన్నారు. దేశంలో మతోన్మాదం నానాటికి పెరిగిపోతోందని అన్నారు. పార్లమెంటులో ప్రజాప్రతినిధులకే రక్షణ కొరవడిందని అన్నారు. బిజెపి రెచ్చగొట్టే విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను పరిరక్షించేందుకు కృషి చేయాలని అన్నారు. కేంద్రంలో బిజెపిని వదిలించుకుంటనే ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. సమసమాజ నిర్మాణం కోసం అనేక ఉధ్యమాల్లో పనిచేసిన కోట ఝాన్సీరాణి చిరస్మరణీయులని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కోట వెంకటేశ్వరరెడ్డి కృషి చేయాలని అన్నారు. అందుకు సిపిఎం సహకారం అందిస్తామని అన్నారు. ఝాన్సీరాణి స్మారక కేంద్రం ద్వారా ప్రజల్లో మూఢనమ్మకాలను పారదోలెందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సాయి మాస్టారు, వెంకటేశ్వరరెడ్డి, శేషారత్నం, బేబీ, నిర్మలమ్మ దేశభక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో అమలాపురం వెంకటేశ్వరరావు, బి తిరుమలరెడ్డి, దాసరి లక్ష్మి, కూరపాటి నారాయణ, గాదే హరిహరరావు, మర్రి సారధి, జయరామిరెడ్డి, జ్యోతి, రమేష్, ఆట్ల బాలాజీరెడ్డి, పివి ప్రసాద్, మునీరుల్లా ఖాన్ పాల్గొన్నారు.

సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

క్రిస్మస్ సందర్భంగా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

క్రీస్తు ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపి మోపిదేవి వెంకటరమణారావు పేర్కొన్నారు. స్థానిక చిల్డ్రన్స్ హోమ్‌లో చెన్ను లక్ష్మణరావు ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు బట్టల పంపిణీ చేశారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, అల్లం శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బట్టలు పంపిణీ చేస్తున్న మోపిదేవి వెంకటరమణ

అద్దంకి : రోటరీ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఉబ్బా దేవపాలన, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లేవీ ప్రసాద్ సౌజన్యంతో క్రిష్టమస్ పండుగ సందర్భంగా 25మంది పేద మహిళలకు ఉచితంగా ఆదివారం చీరలు పంపిణీ చేశారు. మలాది శ్రీనివాసరావు, సెక్రటరీ వీరయ్య, దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు, నర్రా శ్రీలక్ష్మి, షేక్ మొహమ్మద్ రఫీ, పసుపులేటి ఆంజనేయులు పాల్గొన్నారు.

బాపట్ల : మూర్తిరక్షణనగర్ సర్వజన వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం వస్త్రాలు పంపిణీ చేశారు. అమెరికాకు చెందిన డాక్టర్ సంతోష్ కుమార్ ఆర్థిక సహకారంతో మహిళలకు చీరలు, దుప్పట్లు, పురుషులకు పంచెలు, చొక్కాలు పంపిణీ చేశారు. కల్నల్ అబ్రహం, ఐజక్, జాన్ విలియం పాల్గొన్నారు.

జగన్ పాలనలో భవిష్యత్తు ఉండదు : సుబ్బయ్య

ప్రజాశక్తి - నిజాంపట్నం

సిఎం జగన్ పాలనలో రాష్ట్రానికి బవిష్యత్తు ఉండదని, చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అయన తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు నర్రా సుబ్బయ్య అన్నారు. 2014లో ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు సోదరులు సూచనతో తను ఎంపీటీసీగా, తన భార్య నాగమణి ఎంపీపీగా పని చేశామన్నారు. ఆ సమయంలో మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేశామని అన్నారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు మేలు చేశామన్నారు. మచ్చలేని నాయకునిగా గుర్తింపు తెచ్చుకుని 2019లో జడ్పీటీసీగా ఎకగ్రీవంగా ఎన్నికయ్యానని తెలిపారు. తనకు ఎంపీ మోపిదేవి సోదరులకు మధ్య ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని చెప్పారు. వ్యక్తిగత విభేదాలు అంత కంటే లేవన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రం ఉండటం తనకు ఎంతో బాధ కలిగించిందని అన్నారు. అందుకే తాను టిడిపిలో చేరినట్లు తెలిపారు. అదే సంకల్పం వున్న ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ద్వారా టీడీపీలో చేరానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావాలనే ఆకాంక్షతో అనగాని సత్యప్రసాద్‌ను ఎమ్మెల్యే చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నర్రా వెంకటేశ్వరరావు, నర్రా వెంకయ్య, కీర్తి శ్రీను, నర్రా సునీల్, పోలిరాజు, నర్రా సాయి, డి మణిదేవ్, నర్రా బుజ్జి, పి సాయి, సుందరయ్య, ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సూర్యవతికి నివాళి అర్పిస్తున్న ఆనందబాబు

సాంబసూర్యవతికి ఘన నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పులిమి డోలా శివకుమార్ నాయనమ్మ పులిమి సాంబ సూర్యవతి సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, రేపల్లె మాజీ ఎంఎల్ఎ ముమ్మనేని వెంకటసుబ్బయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొల్లూరు మండలం ఈపూరు గ్రామంలో టిడిపి నాయకులు మెడబలిమి వాసుదేవరావు సోదరి కోగంటి రేవతిదేవి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆమె మృత దేహానికి నివాళి అర్పించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, డోలా శివకుమార్, అత్తలూరి బాలకృష్ణ, జొన్నాదుల రెడ్డయ్య, దీపాల శివప్రసాద్, వామనపల్లి కోటేశ్వరరావు, అనగాని ఏడుకొండలు, పంచుమర్తి శంకరరావు, తెలుగు యువత అధ్యక్షులు కనగాల మధుసూదన్ ప్రసాద్, మైనేని మురళీకృష్ణ ఉన్నారు.

వక్తృత్వంలో విద్యార్థికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీల్లో బాపట్ల జిల్లా విద్యార్థిని ద్వితీయ స్థానం సాధించిందని డిఇఒ పివిజె రామారావు ఆదివారం తెలిపారు. ఇటీవల ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో జెపంగులూరు మండలం కొండమంజులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని బి వేదశ్రీ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం దక్కించుకుందని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ విజయసునీత విద్యార్థిని వేదశ్రీకి ప్రశంశా పత్రం, నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థిని వేదశ్రీని డిఇఒతోపాటు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

క్రిస్మస్ సందర్భంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి -రేపల్లె

క్రిస్టమస్ పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, డివైఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని పెనుమూడి గ్రామంలో ముగ్గులు, ఆటలు పోటీలు ఆదివారం నిర్వహించారు. సర్పంచ్ దారం విజయ్ అధ్యక్షత వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సీఐటీయు జిల్లా అధ్యక్షులు సీహెచ్ మణిలాల్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా చదువు కోవడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రిస్టమస్ అంటే జీసస్ పుట్టినరోజు పండుగ కాబట్టి ఆయన చెపినట్లు నీతివంతమైన జీవనం గడపాలని సూచించారు. నిజాయితీగా ఉండాలని అన్నారు. క్రిస్టమస్ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆటలు ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు. రన్నింగ్, మ్యూజికల్ చెర్స్, స్లో సైకిలింగ్, లేమన్ స్పూన్ విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు కె ఝాన్సీ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం సూర్యప్రకాష్, హైమ, నాగశ్రీ, డివైఎఫ్ఐ నాయకులు కెవి లక్ష్మణరావు, వై నవీన్, వి మావో, గ్రామ పెద్దలు కె రాంబాబు, పిల్లి సురేంద్ర పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో సిఐటియు మణిలాల్

తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టిన..

వారే ఉత్తమ గురువులు

- ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వడం అభినందనీయం
- రాజ్యసభ సభ్యులు మోపిదేవి

ఎమ్మెల్సీ లక్ష్మణరావు తల్లిదండ్రులు, పూలే చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ మోపిదేవి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఉపాధ్యాయులపై నమ్మకంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపిన తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టినప్పుడే ఉత్తమ గురువులుగా కొనియాడబడతారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. కె.వి.ఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్, గుంటూరు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే స్మారక ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల మహోత్సవ కార్యక్రమాన్ని స్థానిక చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజ్యసభ ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, డీఈవో పివిజె.రామారావు తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొని అవార్డుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎమ్మెల్సీ లక్ష్మణరావు జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులను స్వయంగా ఎంపిక చేసి.. అవార్డులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా గుర్తించి వారి సేవలకు తగిన గుర్తింపునివ్వడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె.రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అవార్డులు పంపిణీ చేయడం ద్వారా వారి సేవలకు తగిన గుర్తింపును ఇచ్చినట్లవుతుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో ఎంపీపీ రత్నప్రసాద్, జడ్పీటిసి మద్రివాడ పావని, మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, బండారు రామారావు, దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి, కె.వి.ఆర్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎం క్యూరీ, ట్రస్ట్ కార్యదర్శి కె.అలీన్, యుటిఎఫ్ నాయకులు కాటూరి నాగేశ్వరరావు, సాంబయ్య నాయక్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మాజీ సైనికుల సంక్షేమమే లక్ష్యం

- వితంతులవులకు, పిల్లలకు పెన్షన్లు, రాయితీలు అందజేస్తున్నాం..
- జిల్లా సైనిక సంక్షేమ అధికారి రజనీకుమారి

ముఖాముఖి

ప్రకాశక్తి-యర్రగొండపాలెం, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మాజీ సైనికులు, కుటుంబసభ్యుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం.రజనీకుమారి పేర్కొన్నారు. ఆ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను 'ప్రజాశక్తి'తో ముఖాముఖిలో వివరించారు. తమ శాఖ ద్వారా మాజీ సైనికులకు అమలయ్యే కార్యక్రమాలన్నింటినీ వారికి చేరువ చేస్తున్నట్లు వెల్లడించారు.

మాజీ సైనికులకు 20 అంశాల పైబడి సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నాం. మాజీ సైనికుల పిల్లలకు వివాహ ప్రోత్సాహకాలు అందజేస్తున్నాం. ఇద్దరు ఆడపిల్లలైతే ఇద్దరికీ వివాహ ప్రోత్సాహకం కింద రూ.50 వేలు అందిస్తాం. అయితే వివాహం చేసుకున్న 180 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వితంతవుల పునర్వివాహం కోసం రూ.20 వేలు చొప్పున ఇస్తాం. మాజీ సైనికుల భార్య పేరు, పుట్టిన తేదీ వంటి వాటిని సరిచేయించి ఇస్తాం. వారి పిల్లలకు పేర్లు నమోదు వంటివి పక్కాగా ధ్రువపత్రాలు అందేలా చూస్తాం. మాజీ సైనికుల పిల్లలకు 100 శాతం వికలాంగత్వం ఉంటే వారికి నెలకు రూ.నాలుగు వేలు చొప్పున పెన్షన్ అందిస్తున్నాం. వికలాంగులైన పిల్లలకు నెలకు రూ.1000 ఇస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన రెండు పెన్షన్లు, మాజీ సైనికుల వితంతువులకు రెండు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుంది. మాజీ సైనికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు చేసి ఎలాంటి పెన్షన్ లేని వారు 65 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్యూరీ గ్రాంట్ కింద నెలకు రూ.4 వేల చొప్పున షెన్షన్ మంజూరు చేస్తాం. మాజీ సైనికులు, వితంతువులు మృతి చెందితే దహన సంస్కారాలకు రూ.5 వేలు చెల్లిస్తున్నాం. మాజీ సైనికుల అనాథ పిల్లలకు నెలకు రూ.1000 అందజేస్తాం. న్యాయపరమైన కేసులకు రూ.5 వేలు సహాయం చేస్తున్నాం. వత్తివిద్య శిక్షణ కోసం మాజీ సైనికులు, వారి వితంతువులకు నెలకు రూ.20 వేలు ప్రభుత్వం ఇస్తుంది. వైద్య ఖర్చులు రూ..30 వేలు వరకు చెల్లిస్తుంది. 1996కు మునుపు పని చేసిన మాజీ సైనికులు ఇసిహెచ్ఎస్ మెంబర్‌షిప్ ఉంటే చాలు. కార్డు కోసం మాత్రమే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తరవాత నుంచి పని చేసిన వారందరూ ఇసిహెచ్ఎస్ ప్రీమియం ఒకసారి మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

విద్య, వైద్య రాయితీలు ఇలా..

మాజీ సైనికుల పిల్లలకు ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివే వారికి నెలకు రూ.1000 చొప్పున ఇస్తాం. మాజీ సైనికులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ఇప్పించడం జరుగుతుంది. మాజీ సైనికులు, సైన్యంలో పని చేస్తున్న వారి పిల్లలకు ఇంజనీరింగ్, ఐసెట్, బి ఫార్మసీ, అగ్రికల్చర్ వంటి కోర్సులకు రెండు శాతం రిజర్వేషన్, మెడికల్ కోర్సులైన ఎంబిబిఎస్, బీడీఎస్, బిఎఎంఎస్, బిహెచ్ఎంఎస్‌లకు ఒక శాతం రిజర్వేషన్, టీచర్ ట్రైనింగ్ కోర్సులకు నాలుగు శాతం, పాలిటెక్నిక్, ఐటిఐ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్సులు రెండు శాతం రిజర్వేషన్ చొప్పున విద్యాభివృద్ధికి సహకారం అందుతుంది. ఈ సౌకర్యాలకు క్యాప్ సర్టిఫికేట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఉన్నత విద్య కోసం పిఎంఎస్ఎస్ పథకం కింద మగ పిల్లలకు సంవత్సరానికి రూ.30 వేలు, ఆడ పిల్లలకు సంవత్సరానికి రూ.36 వేలు అందజేస్తున్నాం. అలాగే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు వరకు మంజూరు చేస్తున్నాం.

గృహ నిర్మాణానికి సహకారం

మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువులు కలిసి హౌసింగ్ సొసైటీగా ఏర్పడితే వారికి 175 చదరపు గజాల ఇంటి స్థలాన్ని ప్రభుత్వ ధరకే కేటాయించబడుతుంది. మాజీ సైనికులు నిర్మించుకున్న ఇళ్లకు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో ఉన్న వారికి ఇంటి పన్ను మినహాయింపు ఉంటుంది.

ఉపాధి అవకాశాలు ఇలా..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పది వేల మంది మాజీ సైనికులు, 3,900 మంది వారి ఆధారిత కుటుంబికులు ఉన్నారు. వారందరికి ప్రభుత్వం అందించే ప్రతిదీ అర్హత ఆధారంగా అందుతోంది. ఉద్యోగ విరమణ పొందిన మాజీ సైనికులు స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వాలు అవకాశాలు కల్పిస్తున్నాయి. పిఎంఇజిపి పథకం ద్వారా ఉత్పత్తి పరిశ్రమ ప్రాజెక్టులకు రూ. 25 లక్షలు, ఉత్పత్తేర సర్వీసు పరిశ్రమలకు రూ. 10 లక్షలు చొప్పున రుణాలు అందిస్తున్నాం. దేశాన్ని రక్షించి తమ వంతు సేవ చేసిన మాజీ సైనికులను మనమందరం గౌరవించాలి.

గుండె జబ్బులకు అత్యంత తక్కువ ఖర్చుతో వైద్యం

- ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి - ఘనంగా ఉపాస్ హార్ట్‌కేర్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు

పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యంత తక్కువ ఖర్చుతో అత్యాధునిక టెక్నాలజీతో గుండె జబ్బులకు వైద్యం అందించేందుకు ఉపాస్ డాక్టర్లు ముందుకొచ్చారని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి రెండో యూనిట్ ఉపాస్ హార్ట్‌కేర్ సెంటర్‌ను ఒంగోలు, సంతపేటలో పాత రాజమ్మ హాస్పిటల్ కాంపౌండ్‌లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు శిద్దా సుధీర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ఒంగోలుతో పాటు ప్రకాశం జిల్లా వాసులకు వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ఉన్నత స్థాయి వైద్యాన్ని చాలా తక్కువ ఖర్చుతో అందిస్తున్న డైరెక్టర్లు ఉమాపతి చౌదరి, ప్రకాష్ చవల, కాప అనిల్‌కుమార్, అనపర్తి శ్రీనివాసరావులను అభినందించారు. ఇప్పుడు గుండె వైద్యానికి సంబంధించి ఉన్నతస్థాయి వైద్యం అందించుటకు క్యాథ్‌ల్యాబ్ సేవలతో కూడిన హార్ట్‌కేర్ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. యాంజియోగ్రామ్‌ను అతి తక్కువ ఖర్చుతో జిల్లా ప్రజలకు అందిస్తున్న ఉపాస్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చవల మాట్లాడుతూ ఈ హార్ట్‌కేర్ సెంటర్ ద్వారా గుండెకు వైద్యం తక్కువ ఖర్చుతో జిల్లా ప్రజలకు అందించటానికి ముందుకొస్తున్నామని, జిల్లా ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. తమ హార్ట్‌కేర్ సెంటర్‌లో యాంజియోగ్రామ్ రూ.8 వేలకే చేస్తున్నామని తెలియజేయటానికి సంతోషిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.నాగేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ కె.సిల్వన్‌రాజ్, వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, హర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవి కుమార్, అమృత హార్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వి కేశవ, పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చివుకుల శ్రీధర్ ఆధ్వర్యంలో ఉపాస్ హార్ట్‌కేర్‌లో అత్యాధునికమైన క్యాథ్‌ల్యాబ్ సేవలు మరియు యాంజియోగ్రామ్, స్టంట్ ప్రొసీజర్లు ఒంగోలు ప్రజలు, జిల్లా వాసులకు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివద్ధికి తోడ్పడుతున్న ఉపాస్ హాస్పిటల్ డాక్టర్ కాకాణి పవన్‌కుమార్, డాక్టర్ శ్రీనివాస్ గోనుగుంట్ల. డాక్టర్ పోకూరి శ్రీనివాస్, డాక్టర్ కె.సువర్ణరాజు, డాక్టర్ యు.శ్రీనివాసరావు, ఇతర వైద్య బందాన్ని అభినందించారు.

ఉపాస్‌లో క్యాథ్‌ల్యాబ్‌ను సందర్శిస్తున్న ఎంపీ మాగుంట, యువ నేత ప్రణీత్‌రెడ్డి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ మాగుంట, ప్రణీత్‌రెడ్డి

26 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-చీమకుర్తి: ఈ నెల 26 నుంచి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టినసమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు ఇట్టా నాగయ్య పేర్కొన్నారు. ఆదివారం ఎమున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.